# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

**పత్రికా ప్రకటన.** **తేదీ.10.09.2025.**

**నగరంలోని అన్ని పార్టీల వివిద రంగాలకు చెందిన సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు మరియు అన్ని యూనియన్స్ వారితో సమావేశం నిర్వహించిన నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు**

దసరా శరన్నవరాత్రి మరియు విజయవాడ ఉత్సవ్ కార్యక్రమాలను పురస్కరించుకుని ఈ రోజు పోలీసు కమిషనర్ వారి కార్యలయం నందు ఎన్.టి.ఆర్.పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారి అధ్యక్షతన విజయవాడ నగరంలోని అన్నీ రాజకీయ పార్టీలు, వివిద రంగాలకు చెందిన సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు మరియు అన్ని యూనియన్స్ ప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ నేపధ్యంలో నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు మాట్లాడుతూ..... గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఆదునిక టెక్నాలజీని ఉపయోగించుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన అమ్మవారి దర్శనం జరిపించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులకు ఎక్కడా ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండే విధంగా హోల్డింగ్ ఏరియాలను ఏర్పాటు చేస్తూ పటిష్టమైన బంధోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సంధర్బంగా సిబ్బంది అంధరూ బంధోబస్త్ విధులలో నిమగ్నమై ఉంటారు కావున అన్ని రాజకీయ వివిద రంగాలకు చెందిన సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు మరియు అన్నియూనియన్స్ వారు ఈ దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సమయంలో తమ తమ సంస్థల కార్యక్రమాలను వాయిదా వేసుకుని మన రాష్ట్ర పండుగ అయిన దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగే విధంగా పోలీసు వారికి సహకరించాలని కోరారు.

ఈ సంధర్బంగా ప్రతినిధులు మాట్లాడుతూ ..... నగరంలో సి.సి.కెమెరాలను ఏర్పాటు చేసి నేరాలను అదుపులోనికి తీసుకు వచ్చారని, అదే విధంగా ఆదునిక సాంకేతిక టెక్నాలజీని ఉపయోగించుకుని తక్కువ సమయంలో నేరస్తులను గుర్తించి

వారిని అరెస్టు చేయడంతోపాటు బాధితులకు స్వాంతన చేకూరేలాగా చర్యలు తీసుకొంటున్నారని, సైబర్ నేరాలను జరుగకుండా అన్ని విధాలుగా ప్రజలకు అవగాహన కల్పించి విజయవాడ నగరంలో సైబర్ నేరాలు జరగకుండా కట్టడి చేశారని కొనియాడారు. అదే విధంగా దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను మరియు విజయవాడ ఉత్సవ్ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని, దానికోసం పోలీసు వారికి పూర్తిగా సహకరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమాలు ఘనంగా జరగడానికి తమ వంతు సహకారంగా స్వచ్ఛంధంగా పాల్గొని సేవలు అంధిస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డి.సి.పి. అడ్మిన్ శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్. గారు, ఏ.డి.సి.పి. శ్రీ జి.రామకృష్ణ గారు, పశ్చిమ ఏ.సి.పి.శ్రీ ఎన్.వి.దుర్గా రావు గారు, ఎస్.బి.ఇన్స్పెక్టర్లు శ్రీ పి.సత్యానందం గారు, శ్రీ డి.వి.రమణ గారు, అన్నీ రాజకీయ పార్టీలు, వివిద రంగాలకు చెందిన సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు మరియు అన్ని యూనియన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

* * *